నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 24 నవంబర్ 2023 | MEDAK | పేజీలు : 12
FRIDAY, NOVEMBER 24, 2023 | | PAGES




పటేల్‌గూడ సభకు భారీగా హాజరైన జనం




# మెదక్ గడ్డ.. బీఆర్‌ఎస్ అడ్డా

- రాజకీయ స్వార్థం కోసం ఇష్టారీతిన మాటలు
- తెలంగాణ సంప్రదాయాలు తెలియని వ్యక్తికి ఓటేయాలా?
- 13 ఏండ్ల మైనంపల్లి ఎక్కడ పోయిండు
- కాంగ్రెస్ నాయకులది రెండు నాల్కల ధోరణి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

12

## కాంగ్రెస్‌తో కరెంట్ కష్టాలు ఖాయం

'మెదక్ గడ్డ బీఆర్‌ఎస్ అడ్డా.. మైనంపల్లి ఎమ్మెల్యేగా గెలిచి మెదక్ ప్రజలకు చేసింది ఏమీ లేదు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి 13 ఏండ్లు పత్తా లేకుండా పోయాడు. ఇప్పుడు కొడుకును ఎమ్మెల్యేగా చేయాలనే స్వార్థం కోసం మెదక్ వచ్చాడు. మహిళలతో కలిసి తాను బతుకమ్మ ఆడితే అవహేళన చేస్తున్నారు. తెలంగాణ సంప్రదాయాలు తెలియని కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేయాలా.. ఆలోచించి బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేయాలి' అని మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం హవేళీఘనపూర్ మండలంలోని గాజిరెడ్డిపల్లి, బూరుగుపల్లి, రాజ్‌పేట్ తండా, పోచమ్మరాల్, పోచమ్మరాల్ తండా, సుల్తాన్‌పూర్, సుల్తాన్‌పూర్ తండా, చౌట్లపల్లి, చౌట్లపల్లి తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. *- మెదక్ అర్బన్, నవంబర్ 23*



హవేళీఘనపూర్ ప్రచారంలో విజయసంకేతం చూపుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

## పటాన్‌చెరుకు ఐటీ పరిశ్రమలు,
# మెట్రోరైలు తెస్తాం..

- పటాన్‌చెరులో కాలుష్యరహిత పరిశ్రమలను పెద్దసంఖ్యలో ఏర్పాటు చేస్తాం
- పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఇండ్ల స్థలాలు అందజేస్తాం..
- కాంగ్రెస్ ఓటేస్తే పారిశ్రామికవాడ దెబ్బ తింటుంది..
- మళ్లీ కరెంటు కోతలు, పవర్ హాలిడేలు వస్తాయి
- కాంగ్రెస్ పాలనలో కలుషిత నీళ్లు తాగి ప్రజలు రోగాల పాలైండ్రు..
- మిషన్ భగీరథతో శుద్ధ జలాలు అందజేస్తున్నాం..
- కరోనా సమయంలో ఉత్తరభారత కార్మికులను ప్రత్యేక రైళ్లలో వారి సొంతూళ్లకు పంపాం
- పటాన్‌చెరు ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- సభ గ్రాండ్ సక్సెస్..

లోపలి పేజీల్లో..

పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పెద్దపీట వేసిన బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. రాయి ఏదో, రత్నం ఏదో గుర్తుపట్టాలన్నారు. ప్రజల కోసం పనిచేసే మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పటాన్‌చెరు నియోజకవర్గంలో ఐటీ పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు. విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చి పెద్దసంఖ్యలో కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు మెట్రోరైల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 2.50 లక్షల కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ప్రజల కోసం పనిచేస్తున్న, పటాన్‌చెరును అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు.

*- సంగారెడ్డి (నమస్తే తెలంగాణ)/ పటాన్‌చెరు, నవంబర్ 23*

# భూమాత వద్దు.. కాంగ్రెస్ వద్దే వద్దు!

## ధరణితో రెవెన్యూలో కొత్త శకానికి నాంది

- ధరణి ఎత్తివేసేందుకు కాంగ్రెస్ కుట్ర
- పటేల్, పట్వారీ, దళారీ వ్యవస్థ వస్తే రైతు ఆగమే
- గతంలో ఒకరి పేరు మీదున్న భూమి మరొకరి పేరుపై మార్పు
- రైతుకు, కౌలుదార్లకు హక్కులు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రకటన
- భూయజమానులు, కౌలుదారుల మధ్య భూ సమస్యలు తలెత్తే అవకాశం
- సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణే బాగుంది: అన్నదాతలు



మధ్య పేజీల్లో..

## కాంగ్రెస్‌కు కరెంట్ షాక్
# తప్పదు

11

### కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ 3గంటల కరంటే దిక్కు..

- 24 కరెంట్ కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలి
- ఆడబిడ్డగా ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసుకుందాం
- నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి
- రైతన్నకు మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలా.. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్ కావాలా..?
- బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు
- నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి



కొడిపల్లిలో మాట్లాడుతున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి

మీ ఆడబిడ్డగా తనను ఆశీర్వదిస్తే, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్న సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములపై రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తామని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి తెలిపారు. గురువారం కౌడిపల్లి మండలంలోని కంచన్‌పల్లి, బుర్గుగడ్డ, పాంపల్లి, సదాశివపల్లి, ధర్మసాగర్, కౌడిపల్లి తదితర గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. *- కౌడిపల్లి, నవంబర్ 23*